కర్నూలు । నంద్యాల
వార్త
28 మే, 2023 ఆదివారం పేజీలు


## వాస్తవాలకు ప్రతిబింబంగా వార్తా పత్రిక
### మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



కార్యక్రమంలో మీట్ చైర్మన్ శ్రీరాములు, మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, ప్యాపిలి సొసైటి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ భువనేశ్వరరెడ్డి, రాజా మురళి, షాషావలి, వార్తా విలేఖరి రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు. వార్తా పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన రాజారెడ్డి

**ప్యాపిలి మే27(ప్రభాతవార్త):** సమాజంలో జరిగే సంఘటనలను వెలుగులోకి తీసుకుని వస్తున్న వార్తాదినపత్రిక వాస్తవాలకు ప్రతిబింబంగా నిలిచిందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ప్యాపిలి పర్యటనకు వచ్చిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం 27 వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న జాతీయ దినపత్రిక వార్త దినపత్రిక పుస్తకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో వార్తాదినపత్రిక సహకారం అందిస్తున్నదని స్పష్టంచేశారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలను నివారించడంలో వార్తాదినపత్రిక అగ్రభాగాన నిలిచిందన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు కీలక పాత్రను పోషిస్తున్నాయని, నిష్పక్షపాతంగా సమాచారాన్ని అందిస్తూ వార్తాదినపత్రిక ప్రజాభిమానాన్ని సంపాదించిందని తెలిపారు. భవిష్యత్తులో కూడ ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యలను ప్రభుత్వదృష్టికి వార్తాదినపత్రిక తీసుకుని రావాలని కోరారు. వార్తాదినపత్రిక అభ్యున్నతికి తమ సహయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ

# నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండ చేస్తాం



### ప్రజా సంక్షేమమే లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయం
### రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్యాపిలి మే27(ప్రభాతవార్త): డోన్ నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండ శాశ్వతంగా పరిష్కరిస్తామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని జలదుర్గం నుండి డోన్‌కు రెండు కోట్ల నిధులతో నిర్మిస్తున్న రోడ్డుకు, ఆర్‌అండ్‌బి శాఖ ఆద్వర్యంలో చేపట్టిన రోడ్ల నిర్మాణాలకు శనివారం మంత్రి బుగ్గన శంకుస్థాపన చేశారు. జలదుర్గం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంత్రి బుగ్గన గ్రీవెన్స్‌ను నిర్వహించి ప్రజల వినతులను స్వీకరించారు. అక్కడక్కడ తాగునీటి సమస్యపై ప్రజల వినతులపై స్పందించిన బుగ్గన మాట్లాడుతూ నియోజకవర్గంలో శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించడం కోసం రూ300కోట్ల నిధులతో వాటర్‌గ్రిడ్ పథకం ప్రాజెక్టు మొదటి దశ పనులను యుద్ధప్రతిపాదికన చేస్తున్నామన్నారు. మొదటగా బేతంచెర్ల ప్రజలకు, తరువాత దశల వారీగా డోన్, ప్యాపిలి మండలాలకు వాటర్‌గ్రిడ్ ద్వార ఇంటింటికి తాగునీటిని అందిస్తామని ప్రకటించారు. అర్హులైన పేదలందరికి దేవాదాయశాఖ భూములకు బదులుగా మరోచోట భూములను కొనుగోలు చేసి ఇంటి స్థలాలను ఇస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 68 చెరువులకు హంద్రీనీవా నీటిని నింపడం కోసం రూ300కోట్లను ఖర్చు చేస్తున్నామని స్పష్టంచేశారు. నీటిని శుద్ధి చేసి సరఫరా కోసం నీటి నిల్వ కోసం ఎనిమిది ఎకరాలలో ట్యాంకును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఊటకొండ చెరువును రెండున్నర కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో రోడ్డులేని ప్రాంతాలకు కొత్తరోడ్లు వేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చామని, అందుకు ఉదహరణగా బుగ్గానిపల్లె గ్రామాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న వైఎస్.జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడ ప్రాధాన్యత ఇస్తున్న వైకాపాను రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటితో గెలిపించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల సంస్థ చైర్మన్ శ్రీరాములు, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి, ఎమ్పీడివో ఫజుల్‌రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని
# అడ్డుకున్న గ్రామస్థులు
### - భూపనపాడులో కాటసానికి చుక్కెదురు



కాటసానిని అడ్డుకుంటున్న బిసి కాలనీవాసులు

పాణ్యం, మే 27, ప్రభాతవార్త: మండలంలోని భూపనపాడు గ్రామంలో శనివారం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో చుక్కెదురైంది. భూపనపాడు గ్రామంలో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధికారులు, స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో ఇళ్ళవద్దకు వెళ్లి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికి పథకాలు అందించకుంటే చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. అదేవిధంగా గ్రామంలోని బిసి కాలనీలో ప్రవేశించకుండా అడ్డుకున్నారు. మా కాలనీలో చాల సంవత్సరాలుగా డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మించకపోవడంతో మురికినీరు రోడ్లుపై నిల్వ ఉండి వర్షాకాలంలో దుర్వాసనతో కాలనీ మొత్తం అల్లాడిపోతున్నారు. అధికారులకు, గ్రామస్థులు కాలనీ సమస్యలు ఎన్ని సార్లు విన్నవించినా సమస్య మాత్రం పట్టించుకోలేదని కాలనీవాసులు అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యే ఆ కాలనీకి వెళ్లకుండా మరో కాలనీకి వెళ్లారు. అనంతరం గ్రామవాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించడానికి వాలంటీర్లు పూర్తి సహకారంతో కృషిచేయాలన్నారు.

### దక్షణ భారతదేశ ఆణిముత్యం.. సురేష్‌బాబు
# ఎవరెస్టు పర్వతాధిరోహకుడు





**గోనెగండ్ల మే 27 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా గోనెగండ్లకు చెందిన ఎవరెస్టు పర్వతాధిరోహకుడు సురేష్‌బాబు దక్షణ భారతదేశ ఆణిముత్యం అని కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన గోనెగండ్లలోని సురేష్‌బాబు ఇంటికి వచ్చి శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ 17ఎళ్ల వయస్సులోనే ఎవరెస్టు శిఖరంను, మౌంట్‌మనసులు, మౌంట్‌లోట్సే లను అధిరోహించారుడని అన్నారు. ఐదేళ్ల కాలంలో ప్రపంచంలోని ఏడు ఖండాలలో ఐదు ఖండాలలో ఉన్న 25 అతి ఎత్తేన పర్వతాలను అధిరోహించారని తెలిపారు. మన కర్నూలు జిల్లా కాదు దక్షణ భారతదేశంకే పేరు తీసుకువచ్చాడని కొనియాడారు. ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఏ సహాయం కావాలన్నా చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం నుంచి కూడా సహాయం అందేలా చూస్తానని కేంద్రప్రభుత్వ గుర్తింపు లభించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, గోనెగండ్ల ఎంపీపీ నసూరుద్దీన్, భాస్కర్‌రెడ్డి, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ మన్సూర్, 5వార్డు ఎంపీటీసీ పద్మనాభం, అల్లాబా, చికెన్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

### మద్దిలేటిస్వామికి
### రూ.8.81లక్షల ఆదాయం

**బేతంచెర్ల, మే27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామశివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.8,81,872ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, ప్రసాదం, వసతి గృహాల అద్దెలు, లీజులు, విరాళాల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.



### పునఃప్రారంభానికి శరవేగంగా ముస్తాభవుతున్న
# శ్రీ మద్దిలేటిస్వామి ఆలయం





**బేతంచెర్ల, మే27, ప్రభాతవార్త:** ఎర్రమల్ల కొండల్లోని మద్దిలేరు సమీపంలో ప్రకృతి అందాల నడుమ కొలువైన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయం జీర్ణోద్ధారణను పూర్తి చేసుకుని పునఃప్రారంభానికై శరవేగంగా సిద్ధమవుతుంది. 2022 జూన్ నెలలో రూ.3.90కోట్లతో స్వామివారి ఆలయ జీర్ణోద్ధారణ పనులు ప్రారంభమయ్యాయి. నాటి నుండి ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడుల ఆధ్వర్యంలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో స్వామివారి ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతూ రావడం జరిగింది. అతిపురాతనమైన స్వామివారి ఆలయాన్ని జీర్ణోద్ధారణ చేయడంలో భాగంగా ప్రత్యేక స్థపతిలతో నిర్మాణ పనులను చేపట్టారు. ఎట్టకేలకు ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావస్తుండడంతో జూన్ 5వ తేది నుండి 8వ తేది వరకు ఆలయ పునఃప్రారంభం, మూలవిరాట్ పునఃప్రతిష్ఠ కార్య క్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు ఈవో, చైర్మన్‌లు తెలిపారు. ఇప్పటికే శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం జీర్ణోద్దారణ పూర్తి చేసుకుని ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలవగా స్వామివారి ఆలయ పునఃప్రారంభంతో శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి క్షేత్రం ఆధ్యాత్మిచింతనకు చిహ్నంగా నిలుస్తుందని పలువురు భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ జీర్ణోద్దారణతోపాటు శ్రీచక్ర ఆకారంలో ప్రహరిగోడ నిర్మాణం, ఆర్కిటెక్చర్ ద్వారా రూపకల్పన చేసిన భక్తుల విశ్రాంతి గదులు, ఇతర వసతులతో కూడిన నిర్మాణాలు పూర్తి చేసుకోవడంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే మద్దిలేటిస్వామి క్షేత్రం ప్రత్యేక క్షేత్రంగా వెలుగొందనున్నదని పలువురు భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 5వ తేది నుండి 8వ తేది వరకు జరిగే స్వామివారి ఆలయ పునఃప్రారంభ కార్యక్రమానికి భక్తులు విరివిగా వచ్చి స్వామివారి సేవలో పాల్గొని స్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడు, ధర్మకర్తలు కోరారు.

## సంక్షేమ పాలనకు వారధులు వలంటీర్లు....
- వలంటీర్ల కృషి అభినందనీయం
- స్వచ్ఛంద సేవలకు ఘన సన్మానం
- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

2లో



**గడివేముల, మే27, ప్రభాతవార్త ;** సంక్షేమ పాలనకు వారధులు వలంటీర్లు అని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారంనాడు గడివేములలోని స్థానిక రాజరాజేశ్వరి పాఠశాల అన్నపూర్ణ హాల్‌లో ఎంపీడీఓ శివనాగమల్లేశ్వరప్ప అధ్యక్షతనలో జరిగిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వలంటీర్ల సేవలు అభినందనీయమని, వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డుల ప్రదానం చేశారు. వలంటీరుల ఎండనకా, వాననకా ఆదివారం అయినా పండగైనా సెలవు రోజైనా ప్రతినెలా మొదటి తేదీనే ఇంటి ముంగిటకు వచ్చి తలుపు తట్టి ప్రభుత్వం ఇస్తున్న పింఛన్లను అవ్వాతాతలకు అందిస్తున్నారన్నరు. అలాగే వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. అర్హులందరికీ లబ్ధి అందేలా సహకరించడం ప్రతి 50 ఇళ్లకు ఒకరిగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలబడి సేవాభావంతో వివక్షకు తావు లేకుండా సేవలందిస్తున్న వలంటీర్ల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 151 మంది వలంటీర్లకు ఎమ్మెల్యే చేతులమీదుగా పురస్కారాలు అందజేశారు.

# వాలంటరీల పాత్ర ఎంతో కీలకం..

### :- కన్నుల పండుగలా వాలంటరీలకు వందనం కార్యక్రమం
### :- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**కర్నూలు రూరల్, మే 27, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చడంలో వాలంటరీల పాత్ర ఎంతో కీలకమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శనివారం కర్నూలు మండలంలోని నందనపల్లె గ్రామంలోని శ్రీనివాసాగార్డెన్ ఫంక్షన్‌హాల్ నందు వాలంటరీలకు వందనం కార్యక్రమం కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పాల్గొని మండలంలోని వాలంటరీలకు సేవారత్న, సేవామిత్ర అవార్డులతో పాటు వారికి శాలువాతో సన్మానం చేసి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వినర్లు, గృహసారథుల ఆద్వర్యంలో మండలంలోని వాలంటరీలు చేసిన సేవలను ఒకసారి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వాలంటరీలు సేవలందించారన్నారు. 50ఇళ్లకు ఒకరిని వాలంటరీగా నియమించి ఆ ఇళ్లకు ప్రభుత్వం నుంచి అందవలసిన సంక్షేమ పథకాలు మరియు వారికున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం తద్వారా వారి సమస్యలను తీర్చడం ఒక గొప్ప ఆలోచన అని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి వాలంటరీ వ్యవస్థను గురించి ఆలోచన చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుకోవాలంటే ఎన్నో కమిటీలు, ఎంతోమంది రాజకీయ నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని కానీ జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరుతున్నాయన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాసు వెంకటేశ్వరమ్మ, కర్నూలు మండల ఎంపిడిఓ వి భాస్కర్ నాయుడు, ఈఓపిఆర్‌డి నాగేశ్వరరెడ్డి, జడ్‌పిటిసిలు ప్రసన్న కుమార్, మౌలాలి, వెంకటేశ్వర్లు, మాజీ మండల ఉపాధ్యక్షులు వాసు, వెంకటేశ్వరరెడ్డి, మోహన్ బాబు, మల్ల శివుడు, సంపత్, మద్దిలేటి, అనోకు, సురేష్, యేసేపు, విద్యాసాగర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మీరు వాలంటరీలు కాదు..
# ప్రభుత్వ వారధులు..!

### :- సభలో పల్లీలు అమ్మే వృద్ధురాలిని స్టేజ్‌పైకి పిలిచి చేతిలో డబ్బులు పెట్టిన ఎమ్మెల్యే
### :- లోకేష్ పాదయాత్ర వల్ల ఒరిగేదేమీ లేదు..
### :- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోని, మే 27, ప్రభాతవార్త :** వ్యక్తిగత దూషణలు తప్ప నారా లోకేష్ పాదయాత్ర వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆదోని మున్సిపల్ మైదానంలో వాలంటరీలకు సన్మాన కార్యక్రమం మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సభ మొదలవగానే ఓ వృద్ధురాలు ఎండలో పల్లీలు అమ్ముకుంటుంటే ఎమ్మెల్యే సాయి స్టేజిపైకి పిలిచి వివరాలు తెలుసుకుని ఇంత ఎండలో ఎక్కడ తిరుగుతావు ఇదిగో ఈ డబ్బులు తీసుకుని ఇంటికి వెళ్లమని చెప్పారు. అంతమందిలో ఓ వృద్ధురాలిని చూసి గమనించిన ఎమ్మెల్యే కనుచూపు, కనికరంపై సభకు విచ్చేసిన వారందరు ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో అమరావతి తప్ప రాష్ట్ర అభివృద్దిని నారా చంద్రబాబునాయుడు విస్మరించారన్నారు. శాశ్వత పథకాలు గాలికొదిలి ధనార్జనే ధ్యేయంగా పాలన సాగించారని ఆరోపించారు. రెండు ఎకరాల భూమి కలిగిన చంద్రబాబు లక్షలాది కోట్ల ఆస్తులు కూడబెట్టారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కోట్లాది రూపాయలు దండుకున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టును ఏటిఎంగా వాడుకున్నారన్నారు.



2లో

# ఇంటర్ సప్లమెంటరీలో 14 మంది విద్యార్ధులు డీబార్
### 1104 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, మే 27, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో శనివారం జరిగిన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో రెండవ సంవత్సరం విద్యార్థులు నలుగురు మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతూ మొత్తం 14 మంది విద్యార్థులు డీబార్ అయినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. మొదటి సంవత్సరం 87 పరీక్షా కేంద్రాల్లో జనరల్ విద్యార్థులు 16867 మంది ధరకాస్తు చేసుకోగా 16215 మంది హాజరయ్యారు. 652 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 886 మంది ధరఖాస్తు చేసుకోగా 816 మంది పరీక్షకు హాజరయ్యారు. 70 మంది గైర్హాజరయ్యారు. రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు 5923 మంది ధరఖాస్తు చేసుకోగా 5565 మంది పరీక్షకు హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 660 మంది ధరఖాస్తు చేసుకోగా 636 మంది పరీక్షకు హాజరయ్యారు. 24 మంది గైర్హాజరయ్యారు. డోన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న 11 విద్యార్థులు, డోన్ శ్రీసుధ కళాశాల విద్యార్థులు ఇద్దరు మాల్‌ప్రాక్టీస్‌కు పాలపడుతుండగా డీబార్ చేశారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పరీక్ష కేంద్రాలను ఆర్ఐఓ 6 సెంటర్లు, డివిఐఓ 11, హెచ్‌పిసి 7, డిఇసి 7, ఫ్లయింగ్‌స్క్వాడ్ 40, సిట్టింగ్‌స్క్వాడ్ 16 కస్టోడియన్ అధికారులు 22 పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు మిగతా ప్రాంతాల్లో ప్రశాంతంగా జరిగినట్లు ఆర్ఐఓ గురువయ్య శెట్టి తెలిపారు.

## మీరు వాలంటరీలు కాదు..

# ప్రభుత్వ వారధులు..!

**(మొదటి పేజీ తరువాయి)** అడ్డదారులలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సిఎం జగన్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. లోకేష్‌కు ప్రజల నుండి సమస్యలు లేని కారణంగా వ్యక్తిగత దూషణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దుయ్యబట్టారు. నిష్పక్షపాతంగా పనిచేసి సంక్షేమ పథకాలను పేదలకు అందచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని వాలంటీర్లకు సూచించారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరవేయడంలో కొందరు వాలంటరీలు అక్రమాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పద్దతి మార్చుకుని నిజాయితీగా పనిచేయాలని లేనియడల చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఎంపి,ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులకు సేవ చేసే అవకాశం లేదని,సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వాలంటరీలకు అలాంటి అవకాశం కల్పించారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మీరు వాలంటరీలు కాదు..ప్రభుత్వ వారధులు అన్నారు. ప్రభుత్వం ప్రకటించే పథకాల వివరాలను ఎప్పటికప్పుడు వివరించి పేదలు లబ్ధిపొందేలా చూడాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్,మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత,మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు,కౌన్సిలర్లు సందీప్‌రెడ్డి,హిందూ ఉస్మాన్ రఘునాథరెడ్డి,వసీం ఫయాజ్ అహ్మద్, ఇంతియాజ్,రాజేశ్వరరెడ్డి,నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, రమేష్ యాదవ్,బిటి లక్ష్మన్న,చంద్రశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,జిలేకానిబి,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సశ్మానంకు ప్రభుత్వ భూమినే కేటాయించాలి

## -ప్రవేట్ వ్యక్తుల స్థలాలు మాకు వద్దు...

**గోనెగండ్ల మే 27 ప్రభాతవార్త :** అగ్రహారం గ్రామంలో శనివారం గ్రామంలో నెల కొన్ని సశ్మానస్థల సమస్యపై గ్రామ సభను గ్రామ సర్పంచ్ రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప ంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డీపీవో ఆదేశాల మేరకు సమస్యపై గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలోని అని కులాల వారికి సరిపడే విధంగా సశ్మాన స్థలంను సర్వే నెంబరు 11/1లో 1.30 ఎకరాలను ఇచ్చేందుకు రామేశ్వరరెడ్డి తో పాటు మరో వ్యక్తి ముందు వచ్చారు.ఈవిషయంపై గ్రామస్థులు చర్చించారు.అయితే ఆ స్థలం అనుకూలంగా లేదని వర్షం వస్తే రాక పోకలకు ఇబ్బందిగా ఉంటుందని కావున ప్రవేట్ వ్యక్తులు ఇచ్చే స్థలం మాకు వద్దని గ్రామస్థులు తెలిపారు.గ్రామస్థులు చర్చలు జరిపి మాకు ప్రభుత్వ స్థలమే కావాలని తీర్మానించారు.అలాగే సర్వే నెంబరు 244లో ప్రభుత్వ భూమి ఉంది.అక్కడ సశ్మానంను కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

## రాజమహేంద్రవరములో తెలుగు తమ్ముళ్ల సందడి



**కోవెలకుంట్ల,మే 27,ప్రభాతవార్త :** మహానాడు సందర్భముగా రాజమహేంద్రవరములో తెలుగు తమ్ముళ్ల సందడి చేస్తున్నారు. 2024ఎన్నికల త్వరలో జరుగనున్న నేపద్యములో తెలుగు దేశం పార్టి ఈమహానాడు ఎంతో ప్రతిష్టాత్మకంగాచేపట్టింది రాష్ట్రంమ నలుమూలలనుండి పెద్ద సంఖ్యలో తమ్ముళ్లు మహానాడు తరలి వెల్లారు అందులో బాగంగా బనగానపల్లె నియోజక వర్గంలోని బిసి సార్థ్యముతో బారీ తరలివెళ్లారు ముఖ్యంగా కోవెలకుంట్ల మండలంలోని పెద్ద సంఖ్యలో మహానాడు చేరుకున్నారు. మాజీ మార్కెట్ యాడు చైర్మన్‌గడ్డం నాగేశ్వరరరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో వెల్లారు.

## పంట పొలాల మధ్య తవ్వకాలకు అనుమతులు

## ఇవ్వొద్దండి సార్...- గని గ్రామ రైతుల వినతి



**గడివేముల, మే27, ప్రభాతవార్త ;** మండలంలోని గని గ్రామ పొలిమేరలో ఉన్న సర్వేనంబర్ 910లో రాయి తవ్వకాలకు కొందరు వ్యక్తులు అనుమతులు కోరుతూ రెవెన్యూ అధికారులను సంప్రదించగా, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామసేవకులు శనివారంనాడు సర్వేనంబర్ 910 పొలానికి వెళ్లి సర్వే జరిపారని, కంకర రాయి తవ్వకాలకు అనుమతులు ఇస్తే వారు బ్లాస్టింగ్ జరపడం వల్ల 4 నుంచి 20 సంవత్సరాల మామిడి తోటలు, తమ పంట పొలాలు నాశనమవుతాయన్నారు. అలాగే బోర్లు ఇరుక్కుపోయి మోటార్లు పైకి తీయడానికి వీలుపడక పాడైపోతాయని రైతులు వాపోయారు. ఈ విషయం స్పందనలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సర్వే జరిపారని, పంట పొలాలకు, మామిడి తోటలకు ఇబ్బందులు కలగకుండా రాయి తవ్వకాలకు అనుమతులు ఉండాలని, తమ పొలాల మధ్య తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ గని గ్రామ రైతులు తహసీల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గని గ్రామ రైతులు ఈశ్వర్‌నాయక్, రాములునాయక్, రామానాయక్, ప్రతాప్‌రెడ్డి, వెంకటరమణ, కృష్ణ, శివరామకృష్ణ, రంగస్వామి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## స్నేహమంటే ఆడుకోవడం కాదు ఆదుకోవడం



**అవుకు,మే27,ప్రభాతవార్త:** అవుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2006-07 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు స్నేహమంటే ఆడుకోవడం కాదు ఆదుకోవడమని నిరూపించారు.పట్టణంలోని ముస్లిం వీధికి చెందిన మహబూబ్ బాషా బ్రైన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకుని స్నేహితులు శనివారం మహబూబ్ బాషా ఇంటి వద్దకు వెళ్లి స్నేహితుడిని పరామర్శించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి స్నేహితుడికి చికిత్స కొరకు రూ.62,500ల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కుటుంబ సభ్యులు స్నేహితులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విషయం తెలుసుకున్న పలు ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వైకాపా విజయానికి కృషి చేయాలి



**ప్యాపిలి మే27(ప్రభాతవార్త):** వైకాపా విజయానికి కృషి చేయాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కోరారు. ప్యాపిలి మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి బుగ్గన సమక్షంలో శనివారం టిడిపి నాయకులు కార్యకర్తలు వైకాపా తీర్థాన్ని పుచ్చుకున్నారు. మండల సచివాలయ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, పోతుదొడ్డి క్రిష్ణమూర్తి, ప్యాపిలి సింగిల్‌విండో సొసైటి చైర్మన్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 280 మంది, టిడిపి నాయకులు మస్తాన్‌ఖాన్ ఆధ్వర్యంలో 20 మందికి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వైకాపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. వైకాపాలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. వైకాపాలో చేరిన వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి బుగ్గన చేస్తున్న కృషికి ఆకర్షితులమై వైకాపా చేరామని, వైకాపా విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రాజా నారాయణమూర్తి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బోరెడ్డి పుల్లారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో

## ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు

**నంద్యాల, మే 27, ప్రభాతవార్త:** గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏపీజిఈఏ నాయకులు విమర్శించారు. ఉద్యోగుల సమస్యల సాదన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలేనిరాహారదీక్షను ఏపీజిఈఏ నాయకులు చేపట్టారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాబా సాహేబ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చి ఇంత వరకు ఒక్కసమస్య కూడ పరిష్కరించలేదన్నారు. ఐఆర్ కంటే తక్కువ ఫిట్‌మెంటు ఇచ్చి ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వంగా వైకాపా ప్రభుత్వం అప్రతిష్టను మూటకట్టుకుందని ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య పెరిగిన దూరానిన తగ్గించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు పేర్కొన్నారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్మును ఇతర మార్గాల్లో మల్లించి ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారన్నారు. సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతం, పిఆర్సీ బకాయిలు, 12వ పిఆర్సీ అమలు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. జూన్ 28,29,30 తేదిల్లో వేలాది మంది ఉద్యోగులతో జిల్లాస్థాయిలో నిరహారదీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు. దీక్షలో పాల్గొన్నవారికి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబా సాహేబ్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరసింహులు, కార్యవర్గ సభ్యులు కే నాగేంద్రప్ప, కోశాధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాలువలో పూడికతీత పనులు ప్రారంభం



**వగరూరు(మంత్రాలయం),మే 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామం నుండి బూదూరు గ్రామం వరకు ఉన్న కాలువలో పేరుకుపోయిన పూడికతీత పనులను వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి శనివారం ప్రారంభించారు.గతంలో ఆయా గ్రామాల రైతులు కాలువలో పూడికను తీయాలనిఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.ఇందులో భాగంగా ఎంఎల్‌ఏ ఆదేశాల మేరకు ఈ పూడికతీత పనులను ప్రారంభించినట్లు తెలిపారు.సుమారు 4 కి.మీ పొడవునా ఉన్న కాలువలో పూడికను తీస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ పూడికతీత పనులు పూర్తి అయితే రైతులకు సులభంగా సాగునీరు అందించడానికి వీలు కలుగుతుందన్నారు.కాట్టి త్వరలోనే కాలువ పూడికతీత పనులు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు.వీరివెంట నీటిపారుదల శాఖ డిఈ లక్ష్మణ్ కుమార్,ఏఈ రామాంజినేయులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**కొత్తపల్లి,మే27,ప్రభాతవార్త ;** రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కొత్తపల్లి ఏస్సై హుస్సేన్ భాషా అన్నారు. ఆయన శనివారం సాయంత్రం మండలంలోని బావాపురం సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు.రోడ్డు భద్రత నియమాలు పాటించని 10మంది వాహనదారులకు 1950 రుపాయలు జరిమాన విధించినట్లు ఆయన తెలిపారు.పెండింగ్ లో ఉన్న ఈ చలనాలను వెంటనే చెల్లించాలని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని వాహనదారులకు ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్సీడీ వేరుశనగ విత్తనాల

## కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**హాలహర్వి.మే 27,ప్రభాతవార్త :** ఖరీఫ్‌లో సాగు చేసే రైతులు సబ్సీడీ వేరుశనగ విత్తనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఓ శివశంకర్ శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 190క్వింటాళ్లు వేరుశనగ విత్తనాలు,4 క్వింటాళ్ల కందులు కావాలని జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. రైతులు ఆయా గ్రామాల రైతుభరోసా కేంద్రాల్లో పట్టాదారు పాస్‌పుస్తకం,ఆధార్ కార్డు తీసుకెళ్లి విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సంక్షేమ పాలనకు వారధులు వలంటీర్లు....

**(మొదటి పేజీ తరువాయి)** ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీడీఓ శివనాగమల్లేశ్వరప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, బుజునూరు శివరామిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రఘు మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ పుల్లయ్య, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు సిరుపా శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మాలిక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కళారంగ వైభవానికి

## ఎనలేని సేవ చేస్తున్న కళారాధన



**నంద్యాల, మే 27, ప్రభాతవార్త:** నంద్యాలలో కళారంగ వైభవానికి, చిన్నారుల్లో కళల పట్ల అసక్తిని పెంపొందించడానికి కళారాధన చేస్తున్న సేవ ఎనలేనిదని ఎమ్మెల్సీ ఇసాక్‌బాష పేర్కొన్నారు. శనివారం కళారాధన సాంస్కృతిక సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాల ముగింపు ఉత్సవాన్ని పట్టణంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌లో నిర్వహించారు. గత 22 సంవత్సరాలుగా ఉచిత కళల వేసవి శిక్షణ శిబిరాన్ని కళాసాధన 2023 ముగింపు ఉత్సవాలు కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డా.మధు సూదన్‌రావు, డా.జి రవికృష్ణల అధ్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, పురపాలక అధ్యక్షురాలు మాబున్నిసా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నంద్యాల చరిత్రలో కళారాధన అధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని ఇందుకు కృషిచేస్తున్న కళారాధన సభ్యులు అభినందనీయులు అని ఆయన పేర్కొన్నారు. అధ్యక్ష కార్యదర్శులు డా.రవికృష్ణ, మధుసూదన్‌రావులు మాట్లాడుతూ ప్రతియేట 300 నుంచి 400 మంది బాలబాలికలకు 25 మంది శిక్షకులతో 15 నుంచి 20 రకాల అంశాలలో నెలరోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న పట్టణ ప్రముఖులందరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. డా.రామకృష్ణారెడ్డి, డా.దస్తగిరిరెడ్డిలు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు కళల పట్ల కూడ అసక్తిని పెంచేలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ఈసందర్భంగా గుర్రాల రామకృష్ణయ్య పేరిట అందజేస్తున్న పురస్కారాలు బాలరత్న, యువరత్న, ప్రతిభ పురస్కారాలను సరయు, ఒలివియాలకు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా బాలబాలికలు ప్రదర్శించిన శాస్త్రీయ, ఆధునిక నృత్యాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, కళారాధన నిర్వాహకులు రవిప్రకాష్, శ్రీకాంత్, చంద్రమోహన్, రత్నకుమార్, కో-ఆర్డినేటర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే వైసిపి పార్టీలోకి వలసల పరంపర

:-వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి



**మంత్రాలయం,మే 27,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలో త్వరలోనే వైసిపి పార్టీలోకి టిడిపి పార్టీనుండి వలసల పరంపర కొనసాగుతుందనివైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.శనివారం మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఈరన్నగౌడ్ వైసిపి పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా ప్రదీప్‌రెడ్డి ఈరన్నగౌడ్‌ను పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.త్వరలోనే గ్రామానికి చెందిన టిడిపి నాయకలు అధిక సంఖ్యలో వైసిపి పార్టీలోకి చేరుతారని ప్రదీప్‌రెడ్డి వెల్లడించారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి ఎంకోబ,నాయకులు రోగప్ప,లక్ష్మయ్య,బాబు,హనుమంతు,నరసన్నగౌడ్,రామాంజిని,యోహాను,నరసింహులు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ ఇళ్ళపట్టాలపై అవగాహన

**ఉయ్యాలవాడ, మే 27, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలో వైయస్ఆర్ ఇళ్ళ నిర్మాణాల కొరకు లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహనసదస్సులో తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ఉయ్యాలవాడలో 127 మంది లబ్ధిదారులుండగా ఇళ్ల నిర్మించుకునేందుకు 20 మాత్రమే ముందుకు వచ్చారని వీరు త్వరలో ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు వీరికి కావాల్సిన వసతులు కల్పిస్తామన్నారు. నీరు, కరెంటు, రహదారులు నిర్మిస్తామని పేర్కొన్నారు.

## ఫ్యాప్టో అధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**కర్నూలు విద్య, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు నేడు ఉదయం 10 గంటలకు డిఇఒ వద్ద (ఉమ్మడి జిల్లాలో) పదోన్నతుల కౌన్సిలింగ్ మాన్యువల్‌గా నిర్వహించాలని, జిఓ 47 లోని అసంబద్ధాలను సవరించాలని డిమాండ్ చేస్తు జరిగే నిరసన ప్రదర్శన కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన ఎస్ గోకారి, సెక్రెటరీ జనరల్ జి తిమ్మప్పలు తెలిపారు.

## రేపు వలంటీర్లకు సన్మాన కార్యక్రమం

## - ఎంపిడివో శివరామయ్య

**బనగానపల్లె,మే27,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ఆయా సచివాలయ పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లకు సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడివో శివరామయ్య శనివారం తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు ఉదయం 10 గంటల నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,వలంటీర్లు హాజరుకావాలని ఆయన కోరారు.

## నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాధవస్వామి



**బనగానపల్లె,మే27,ప్రభాతవార్త:** ఏపీటీఎఫ్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం ఉదయం 10గంటలకు ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన మరియు డీఈవో,కలెక్టర్‌కు ప్రాతినిధ్యాలు చేయవలసి ఉన్న కారణంగా కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు,ఫ్యాప్టో చైర్మన్ బి.మాధవస్వామి పిలుపునిచ్చారు.అన్ని క్యాడర్ల పదోన్నతులు మ్యానువల్‌గా మాత్రమే నిర్వహించాలని,బదిలీల్లో ఉన్నటువంటి అసంబద్ధతలను తొలగించి బ్లాకింగ్ లేకుండా అన్ని ఖాళీలను ప్రదర్శించాలని ఆయన తెలియజేశారు.అంతేకాక హిందీ,తెలుగు,సంస్కృతం భాషా పండితులకు కూడా ప్రమోషన్లు ఇవ్వాలని ఆయన కోరారు.సమస్యల సాధనకై కర్నూలు జిల్లా,నంద్యాల జిల్లా ఫ్యాప్టో సంఘం సభ్యులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం బనగానపల్లె డివిజన్ ఏపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగమయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సుబ్బరాయుడు,మండల ప్రధాన కార్యదర్శి సుంకన్న,నాయకులు రమేష్,పోలియ నాయక్,కృష్ణయ్య,శ్రీనివాసనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహానికి విరాళం

**హొళగుంద,మే 27,ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం కనకబీడు గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామ ఎల్లార్తి దర్గా నిర్వాహకులు మల్లికార్జున రూ.10వేలు,ఎల్లార్తి తిమ్మప్ప రూ.5వేలు విరాళం కనకబీడు గ్రామ వాల్మీకి పెద్దలకు వేర్వేరుగా అందచేశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ కనకబీడు గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కొరకు విరాళం అడుగగా తమవంతుగా ఈ విరాళం అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి అర్జున్,లక్ష్మీకాంత్,గ్రామపెద్దలు,వాల్మీకి పెద్దలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత తోడ్పాటుకు

## తక్కువ వడ్డీతో రుణాలు



**నంద్యాల టెక్కె, మే 27, ప్రభాతవార్త:** జగనన్న ప్రభుత్వంలో జీవనోపాధుల అభివృద్ధి కోసం మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు అందజేసి మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని పురపాలక అధ్యక్షురాలు మాబున్నిసా తెలిపారు. శనివారం మెప్మా అధ్వర్యంలో పురపాలక కార్యాలయ అవరణలో మహిళా సంఘ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, కొనుగోలు స్టాల్స్‌ను పురపాలక అధ్యక్షురాలు మాబున్నిసా, ఉపాధ్యక్షులు పాంషావలితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ప్రథమంగా మెప్మా అధ్వర్యంలో అర్బన్ మార్కెట్‌స్టాల్స్ ఏర్పాటు చేయడం చాల హర్షించదగ్గ విషయమన్నారు. త్వరలో పురపాలక సంఘం ప్రతి రెండు నెలలకు ఒకసారి ప్రధాన కూడళ్లలో స్టాల్స్ ఏర్పాటు చేసి మహిళా సంఘాలు ఉత్పత్తులను విక్రయించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో ఉత్పత్తుల అమ్మకాల కోసం శాశ్వతంగా గదులను కేటాయించి ఉత్పత్తుల ప్రదర్శన, కొనుగోలును ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. త్వరలో ఆన్‌లైన్ సేవలైన ఆమెజాన్, ఫ్లిప్‌కార్డు తదితర సంస్థలతో అనుసంధానించి విక్రయాలు జరుపుతామన్నారు. త్వరలో ప్రభుత్వాసుపత్రిలో రోగుల సహాయకుల కోసం రుచికరమైన భోజనాన్ని అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు.మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుచేస్తున్న ఈక్యాటరింగ్‌లో తక్కువ ధరకు మెప్మా అహా క్యాంటిన్‌లో ఆహార పదార్థాలను విక్రయిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టరు శివ నాగలీల, పురపాలక కమిషనరు రవిచంద్రారెడ్డి, మెప్మా అధికారులు, జిలాన్ బాష, భాస్కర్‌రెడ్డి, సుజాత సాగర్, నాగరాణి, హిమబిందు, సరళాదేవి, శోభా, పట్టణ సమాఖ్య ప్రతినిధులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు




**ఆదోనిలీగల్, మే27, ప్రభాతవార్త ;** స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి ప్రధాని నవభారత నిర్మాత, భారతరత్న పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ 59వ వర్ధంతి వేడుకలను ఆదోనిలోని మైనార్టీ కాంగ్రెస్ ఆఫీసులో నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జవహార్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్, కర్నూలు జిల్లా మైనార్టీ చైర్మన్ ఎండీ నూర్ మాట్లాడుతూ భారతదేశానికి తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లఆల్ నెహ్రూ అని, ఆయన దేశ ప్రగతి కోసం ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. ఇందులో కొన్ని పంచవర్ష ప్రణాళికలు సాగునీటి ప్రాజెక్టులు, కర్మాగారాలు, విద్యకోసం ఎన్నో యూనివర్సిటీల్లో ఆరోగ్యం కోసం ఎన్నో ఆస్పత్రులను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బి.తాయన్న, ఐఎన్‌టీసీ జిల్లా ఉపాధ్యక్షులు జయరామ్, ఆదోని యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఖలందర్, దొడ్డనగేరి లక్ష్మన్న, గురుస్వామి, కోశాధికారి మాణిక్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'పశువుల భీమాను సద్వినియోగం చేసుకోండి

## - డా.పద్మావతి'



**కొలిమిగుండ్ల, మే 27, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశువుల భీమా పథకాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కొలిమిగుండ్ల మండల పశు వైద్యాధికారిణి డా.పద్మావతి పేర్కొన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్దిదారులు 20శాతం భీమా మొత్తం, ఎపిఎల్ లబ్దిదారులు 50శాతం భీమా మొత్తం చెల్సించాల్సి వుంటుందని అన్నారు. ఒక్కో కుటుంబం 5గేదేలకు మరియు 50గొర్రెలు, లేదా మేకలకు భీమా చేసుకొనే అవకాశం కల్సించిందని డా.పద్మావతి వివరించారు. కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పశువుల యజమానులు, గొర్రెల కాపరులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**తుగ్గలి,మే 27,ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైసిపి పార్టీ నాయకుడు రాతన ఉమా మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రాతన ఆర్‌బికె నందు వేరుశనగ విత్తనాలను ఏఓ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ నాగేంద్ర,పంచాయతీ సెక్రటరీ శివ,వాలంటరీలు,విఏఏలు లోహిత్,రైతులు పాల్గొన్నారు.

## నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

### -ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి
### -ఫారెస్టు సెక్షన్ అఫీసర్ శ్రీనివాసులు నాయుడు



**శిరివెళ్ల, మే 27, ప్రభాతవార్త:** నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వాడుకొని ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని చలమ రేంజ్ ఫారెస్టు సెక్షన్ అఫీసర్ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. శనివారం మండలంలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో చలమ రేంజ్ అధికారి ఈశ్వరయ్య అదేశాల మేరకు పరా ్యవరణ పరిరక్షణ అందరి బాధ్యత బీట్ అఫీసర్ నాగప్పతో కలిసి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజల సమక్షంలో పర్యావరణ కొరకు జీవనశైలీలో భాగంగా వారందరితో ప్రతిజ్ఞ చేయించి ఇంటింటికి వెళ్లి ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని,ఇంటి ముందు ఉన్న నీటి కొళాయిల వద్ద నీటిని వృధాచేస్తు నీటిని నిల్వ చేయరాదని పగటిపూట కరెంటును వృధా చేయరాదని ఇంటింటికి కనీసం ఒక మొక్కను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ప్రజలకు సూచించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణకొట్కూరులో జగనన్న లేఅవుట్ల పరిశీలిన



నందికొట్కూరు,మే 27,ప్రభాతవార్త: మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరులో వేసిన రెండు లేఅవుట్లను నియోజకవర్గం ప్రత్యేక అధికారి రఘురాం శనివారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడతు అనుకున్న సమయంలో జగనన్న ఇళుఖ్ల నిర్మాణం పూర్తి కావాలని, దాదాపు 152 వరకు బేస్‌మెంట్‌లో వాటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఎ. శోభారాణి, హౌసింగ్ డి.ఇ.ప్రభాకర్, ఈఓఆర్డీ సుబ్రమణ్యం, ఎ.ఇ.లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పండ్ల తోటలు వేసుకోవడానికి రైతులు ముందుకురావాలి



**దేవనకొండ,మే 27,ప్రభాతవార్త :** పండ్లతోటలు వేసుకోవడానికి ఆసక్తి గల రైతులు ముందుకు రావాలని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కరివేముల గ్రామం నందు హార్టికల్చర్ కింద వేసిన చిని తోటను డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి హార్టికల్చర్‌తోనే సాధ్యమన్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 100శాతం సబ్సీడీతో ఇస్తున్న 13రకాల హార్టికల్చర్ తోటలో రైతులకు ఆసక్తి ఉన్న తోటలు వేసుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు. అలాగే జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## వాయిదాపడ్డ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం

**ఆళ్లగడ్డ, మే 27, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మున్సిపాలిటి కౌన్సిల్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదాపడింది. శనివారం సమావేశం నిర్వహించాల్సి ఉండగా కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో మున్సిపల్ చైర్మన్ డా.రామలింగారెడ్డి, కమిషనరు రమేష్‌బాబు, కౌన్సిలర్ ఉశేన్‌బాషతో పాటు తక్కువ మంది కౌన్సిలర్లు హాజరుకావడం జరిగింది. దీంతో సమావేశం నిర్వహించలేకపోతున్నామని కమిషనరు తెలిపారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి అధికారులు సమన్వంతో పనిచేయాలని అందరు కలిసికట్టుగా పనిచేయడం వల్ల మున్సిపాలిటి అభివృద్ది చెందుతుందని ప్రజలు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.



## పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### :- సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్



**తుగ్గలి,మే 27,ప్రభాతవార్త :** ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ప్రజా సంకల్పయాత్రలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు సిఎం ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని, నియోజకవర్గ అభివృద్ధి కూడా శూన్యమని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పత్తికొండ అభివృద్ధి తయారైందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చలేదన్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా చెరువులకు నీళ్లు నీళ్లను మళ్లించి చెరువులు నింపుతామని హంద్రీనీవా కాలువల ద్వారా పిల్ల కాలువలతో పంటపొలాలకు నీరు అందిస్తామని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినా పత్తికొండ పట్టణ ప్రజలకు,రైతులకు ఇచ్చిన హామీలు నేటికీ కలగానే మిగిలిపోయాయన్నారు. 2018-19ఇన్‌పుట్ సబ్సీడీ పంట నష్టపరిహారం రైతులకు అందించి ఆదుకోవాలని,పాదయాత్రలో పత్తికొండ ప్రజలు,రైతులకు ఇచ్చిన మరెన్నో హామీలను నెరవేర్చి నియోజకవర్గ అభివృద్ధికి సిఎం జగన్ పాటుపడాలని ఆయన డిమాండ్ చేశారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



**మంత్రాలయం,మే 27,ప్రభాతవార్త:**మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని తుంగభద్ర రైల్వే స్టేషన్ వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎకై ్సజ్ సిఐ జయరాం నాయుడు శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు ఆదోని పట్టణానికి బోయ శంకర్ అనేవ్యక్తి కర్ణాటక మద్యం తీసుకువస్తున్నారన్న సమాచారంతో తమ సిబ్బందితో తనిఖీ చేయించి మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు.ఈ వ్యక్తివద్ద నుండి 218 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## నేడు వైఎస్ విగ్రహావిష్కరణ

### మంత్రి బుగ్గనచే విగ్రహావిష్కరణ
### పనులు పర్యవేక్షించిన చైర్మన్ రాజేష్



**డోన్, మే 27, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆదివారం రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజారెడ్డి ఆవిష్కరించనున్నారు. పట్టణంలోని జాతీయరహదారి బాలాజీ హోటల్‌వద్ద వుండే కంబాలపాడు సర్కిల్‌లో వైఎస్ విగ్రహాన్ని ఏర్పాటుచేసారు. వైఎస్ నగర్ కూడలివద్ద పట్టణంలోకి ఎంట్రీఅయ్యేచోటవున్న విగ్రహాన్ని సర్వీస్‌రోడ్ నిర్మాణం కారణంగా తొలగించి కంబాలపాడు సర్కిల్‌లో పునరుజ్జీవింజేసారు. అన్ని హంగులలతో పైలాన్‌తోపాటు విగ్రహ ఆవిస్కరణ ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ వారి సిబ్బంది శనివారం పర్యవేక్షించారు. అన్ని పనులు పూర్తయ్యాయని ఆదివారం మంత్రి బుగ్గన ఆవిస్కరిస్తారని ప్రతి వైఎస్ రాజశేఖఱ్‌రెడ్డి అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తిచేసారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

### :-గ్రామాల్లో అధి కారులు అవగాహన కల్పించాలి
### :-సిడిపిఓ నాగమణి



మంత్రాలయం,మే 27,ప్రభాతవార్త:సమాజంలో పిల్లలకు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని సిడిపిఓ నాగమణి అన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విఆర్ఓలు,పంచాయతీ కార్యదర్శులు,మహిళా పోలీసులు తదితర సిబ్బందికి బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన సదసు ్స ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిగ్రామంలో సచివాయాలు ఉన్నందున ప్రతి ఇంటికి తిరిగి బాల్య వివాహాలపైఅవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ముఖ్యంగా విఆర్ఓలు,పంచాయతీ కార్యదర్శులు,మహిళా పోలీసులు,వాలంటీర్లు అందరూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. బాల ్య వివాహాల వలన కలిగే అనర్థాలు తల్లిదండ్రులకు వివరించాలన్నారు.తల్లి దండ్రులు కూడా పిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేయడం మానుకోవాలన్నారు.బాల్య వివాహాలు చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని సెలవిచ్చారు.కాబట్టి ప్రతి ఒక్కరూ బాల ్య వివాహాలను నియంత్రించడానికి కృషి చేయాలన్నారు.అ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు,ఎంపిడిఓ ప్రభావతి,ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మిభాయి తదతరులు పాల్గొన్నారు.

## వృద్దురాలికి ఐఆర్‌సిఎస్ చేయూత



**వెలుగోడు,మే 27,ప్రభాతవార్త:** స్తానిక దాసరిపేటలో నివాసం ఉంటున్న జైనాభీ అనే వృద్దురాలి గుడిసే కాలి సర్వం కాలి బూడిద కావడంతో ఆమె రోడ్డున పడింది. ఈ విషయంతో తెలియడంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సోషైటి వారు స్పంధించి ఆమెకు చేయూత నిచ్చారు. శనివారం అధ్యక్షులు దస్తగిరి, మనురుద్దీన్‌ల సహాకారంతో డిప్యూటి తహాసిల్దార్ సత్యశ్రీనివాసులు చేతుల మీదుగా వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజునాయక్, ఐఆర్‌సిఎస్ మండల సభ్యులు అమోర్, నాగేశులు, చాంద్‌బాష, సలాం, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి నాయకులు



**దేవనకొండ,మే 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ మజార గ్రామమైన దుప్పనగుర్తి గ్రామంలో మూడురోజుల క్రితం గుండెనొప్పితో చనిపోయిన కురువ మద్ది రామాంజనేయులు కుటుంబాన్ని సచివాలయ ఉద్యోగులు,వైసిపి నాయకులు శనివారం పరామర్శించారు. వైఎస్సార్ భీమా యోజన కింద కర్మకాండలకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుంకన్న,శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవస్థాన చైర్మన్ హనుమంతరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు,మీనుగ కృష్ణ,అలంకొండ రంగడు,సర్పంచ్ భర్త లింగన్న,ఉద్యోగులు,వాలంటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా వాలెంటీర్లకు వందనం



**నందికొట్కూరు,మే 27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలక సకాలం చేరవేస్తున్న వాలెంటీర్లకు వందనం చివరి రోజు ఘనంగా నిర్వహించారు. శనివారం స్తానిక జైకిసాన్ పార్కులో వాలెంటీర్లను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమీషనర్ పి.కిషోర్ దుశ్శాలువలను కప్పి పూల బొకేలతో సన్మానించి ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈ సంధర్భంగా చైర్మన్ మాట్లాడుతు నవరత్నా పథకాలను ప్రజలకు అంధించడంలో కీలక పాత్ర వాలెంటీర్లదేనని దానిని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలు ఇచ్చి గౌరవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి, కౌన్సిలర్లు వి.రూపాదేవి, చింతా లక్ష్మిదేవి, అబ్దుల్‌రవూఫ్, షేక్ నాయబ్, చెరుకు సురేష్, వైకాపా నాయకులు పి.రమేష్, శాలిభాష, కురువ శ్రీను, దేశెట్టి శ్రీనువాసులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే పార్లమెంట్ నూతన భవనాన్ని రాష్ట్రపతి ప్రారంభించాలి



**ఆదోని,మే 27,ప్రభాతవార్త :** నేడు జరగబోయే పార్లమెంట్ నూతన భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచే ప్రారంభించాలని ఎరుకుల సంఘం నాయకుడు రవికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మరియు ఇతర కేంద్రమంత్రులు రాష్ట్రపతిచే నియమించబడతారని అలాంటిది నేడు పార్లమెంట్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మని ఆహ్వానించకపోవడాన్ని అన్ని గిరిజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఈ నిర్ణయం అత్యున్నత రాజ్యాంగ పదవిని అవమానించడమేనని గిరిజన సంఘాల నాయకులు మండిపడుతున్నారన్నారు. నూతన పార్లమెంట్ భవనాన్ని ఆవిష్కరించే హక్కు రాష్ట్రపతికే ఉంటుందని కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నామన్నారు. పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా బిజెపి నియంత ప్రభుత్వ వైఖరికి గిరిజన సంఘాలు మొత్తం ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. గిరిజన ప్రజానీకానికి ఈ దేశంలో అత్యున్నత స్థానం కల్పించేలా చేసిందని బిజెపి చంకలు గుద్దుకోవడంతో నేడు అదే గిరిజన మహిళలకు నూతన పార్లమెంట్ భవనానికి ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోవడం ఘోరమైన అవమానం అని నిప్పులు చెరిగారు. రాజకీయపరంగా గిరిజనులకు బిజెపి ప్రభుత్వం అవసరానికి వాడుకుంటున్నాయని అనడంలో తేటతెల్లం అయిందని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు మారుతిరావు, హనుమేష్,రామకృష్ణ,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సేవారత్న అవార్డు గ్రహీత వాలంటరీ మహేష్‌ను సత్కరించిన సర్పంచ్



మద్దికెర,మే 27,ప్రభాతవార్త
మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయ పరిధిలో వాలంటరీ మహేష్‌కు కేటాయించిన 50గృహాలకు ప్రభుత్వ పథకాలను చురుగ్గా అందచేసినందుకు మండల అధికారులు,గ్రామ సర్పంచ్ బురుజుల విజేయుడు,వైస్ ఎంపిపి మహేశ్వర్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సంజప్ప, వైసిపి నాయకుల ఆధ్వర్యంలో శనివారం వాలంటరీ గద్దల మహేష్‌ను గ్రామ సచివాలయంలో శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాలంటరీ మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందచేసినందుకు గ్రామ,మండల అధికారులు,గ్రామ వైసిపి నాయకులు,ప్రజాప్రతినిధుల సహకారంతో తనకు ఉత్తమ వాలంటరీగా సేవారత్న అవార్డు,రూ.20వేలు నగదు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు క్రమం తప్పకుండ అందచేస్తూ నా విధుల పట్ల ఎంతో భాద్యతగా వ్యవహరిస్తానన్నారు. సిఎం జగనన్న ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ ఎంతో బాగుందని వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మనోజ్,భాను,వాలంటరీలు మల్లి తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు కౌలు కార్డు కొరకు దరఖాస్తులు చేసుకోండి



**నందికొట్కూరు, మే 27,ప్రభాతవార్త:** కౌలు రైతులు కౌలు కార్డుల కోసం మండలంలో 2023లో 850 మంది వరకు ప్రభుత్వం టార్గెట్ విధించింధి అని వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని ఏడిఏ విజశేఖర్, మండల వ్యవసాయశాఖ అధికారిణి బి.శ్రావణి తెలిపారు. బిజినవేముల,నాగటూరు ఆర్,బి.కే.కేంద్రాలల్లో కౌలు కార్డులపై అవగాహాన కల్పించారు. మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాల వద్ద రైతు సోదరులు రెవెన్యూ మరియు వ్యవసాయశాఖ వారిని సంప్రధించి సంయుక్తంగా వారికి ఆధార్ కార్డు, పాస్ పుస్తకం జిరాక్స్, వన్.బి, కౌలు ఖరారు నామా పూర్తి చేసి అర్హత ఉంటే దానిని అధికారులు పరిశీలించి విఆర్డీఓ మరియు విఏఏ ఆధ్వర్యంలో అగ్రిమెంట్ చేసుకోవాలి. అధే విధంగా పోటోలు తీసి అప్లికేషన్ ఫారంకి జతపరచాలన్నారు. విఆర్వో లాగిన్‌లో అప్లోడ్ చేసినటువంటి అర్హుల జాబితా నుంచి సిసిఆర్సి కార్డు తీయటం దానిని వ్యవసాయ శాఖ(విఏఏ) వారికి ఇవ్వడం దానిలో వారి అర్హతను బట్టి వారి లాగిన్‌లో అప్లోడ్ చేయడం జరుగుతం దన్నారు. కావున దీనిని అర్హత కలిగిన కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వాలంటీర్ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు



**తుగ్గలి,మే 27,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజల ఇంటి ముంగిటకు పథకాలను అందచేస్తు అవినీతి లేని స్వచ్ఛపాలనకు తార్కాణాలుగా వాలంటరీలు నిలుస్తున్నారని జడ్పిటిసి సభ్యుడు పులికొండ నాయక్,మండల కన్వీనర్ జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వీనర్ శభాష్‌పురం హనుమంతు,సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. తుగ్గలి,జి ఎర్రగుడి గ్రామాల్లోని సచివాలయాల వాలంటరీలకు వందనం కార్యక్రమాన్ని గురువారం వేర్వేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి ఎర్రగుడి సచివాలయ వాలంటరీ కదిరప్ప సేవావజ్ర,తుగ్గలి సచివాలయ వాలంటరీ అశోక్ సేవారత్న అవార్డులను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థతో పాలనలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. దాదాపుగా అందరు నిబద్ధతతో పనిచేయబట్టే సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వాలంటరీలను కోరారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి వాలంటరీలు సేవలందించారని గుర్తు చేశారు. జగనన్న సంక్షేమ పాలనకు సారథులు వాలంటరీలేనన్నారు. క్షేత్రస్థాయిలో వాలంటరీలు అందిస్తున్న సేవలు అజరామరమన్నారు. జగనన్న తలపెట్టిన పేదిక నిర్మూలన అనే యజ ్ఞంలో వాలంటీర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. సేవలను భాద్యతగా అందిస్తున్న వాలంటీర్లకు సలాం అన్నారు. సీఎం జగనన్న మానసపుత్రిక వాలంటీర్ వ్యవస్థ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క మన రాష్ట్రంలోనే ఉన్న గొప్ప వ్యవస్థ గ్రామ/వార్డు వాలంటీర్ వ్యవస్థ అన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నారనే వాలంటీర్లపై ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నాయన్నారు. గతంలో జన్మభూమి కమిటీ పేరుతో దోపిడి జరిగిందన్నారు. గత జన్మభూమి కమిటీలకు,వాలంటీర్ వ్యవస్థకి మధ్య తేడాను ప్రజలంతా గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శేఖర్‌రెడ్డి,తుగ్గలి ఎంపిటిసి రాజు,పంచాయతీ సెక్రటరీ రాజు నాయక్,ఎర్రగుడిలో వైసిపి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,రాంపురం సర్పంచ్ కమల్‌భాష,గోవిందురాజు,హుస్సేన్ సాహెబ్,పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలి



**ఆదోని రూరల్,మే 27,ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎంపిడిఓ గీతావాణి అన్నారు. హౌసింగ్ డే సందర్భంగా శనివారం మండల పరిధిలోని దొడ్డనగేరి గ్రామంలో ఎంపిడిఓ గీతావాణి జగనన్న హౌసింగ్ కాలనీని సందర్శించి ఇంకా ఇంటి నిర్మాణం ప్రారంభించని 38మంది లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవరత్నాల్లో భాగంగా పేదలందరికి ఇంటి పట్టాలను మంజూరు చేసిందన్నారు. పట్టాలు అందుకున్న లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలన్నారు. ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 1లక్ష80వేలు అందచేస్తుందన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటరీలు లబ్దిదారులకు అవగాహన కల్పించి ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Paddy BPT 5204 & Paddy RP BIO 226 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 28.05.2023, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 12.06.2023 till 14.00 hrs. and the date of opening technical bid is 12.06.2023 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2023-24/
Date: 27.05.2023

Regional Manager
National Seeds Corporation
Secunderabad

# క్రీడలకు జీవం పోద్దాం

**అట్టహాసంగా ప్రారంభమైన ఉమ్మడి జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్**
**ఈపోటీలు మున్ముందుకు మరిన్ని అంటున్న ఆర్గనైజింగ్ కమిటీ**
**అకాడమీ ప్లేయర్స్‌తోపాటు హాజరైన అన్ని ప్రాంతాల క్రీడాకారులు**
**క్రీడాకారుల కేరింతలతో హోరెత్తుతున్న కొత్త ఇండోర్ స్టేడియం**





**డోన్, మే 27.కనసభాతవార్త :** మునుపెన్నడూ లేనివిదంగా భారీ ప్రైజ్‌మనీతో డోన్ పట్టణంలో మొట్టమొదటిసారిగా ఉమ్మడి కర్నూలుజిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలు అట్టహాస, ఆర్భాటంమధ్య శనివారం ప్రారంభమయ్యాయి. అదునాతనంగా సుమారు రూ.2కోట్లతో నిర్మించిన కొత్త ఇండోర్‌స్టేడియంలో ఈ పోటీలను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆద్వర్యంలో శుభం విల్లా హోమ్స్ అధినేతలు కొంగటి ప్రశాంత్, కమలాపురం అర్జున్‌రెడ్డిల ఆర్థిక సౌజన్యంతో నంద్యాల, కర్నూలు జిల్లాల స్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలు రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారు. పోటీల్లో పాల్గొనే అన్ని కేటగిరీలకు కలిపి సుమారు రూ.2లక్షల ప్రైజ్‌మనీని ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ప్రశాంత్ ప్రకటించడంతో పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లాలోని ఆళ్లగడ్డ, ఆత్మకూరు, కర్నూలు, నంద్యాల, నందికొట్కూర్, ఆదోని, ఎమ్మిగనూర్, పత్తికొండ, బనగానపల్లి నియోజకవర్గ కేంద్రాలతోపాటు ఆయా మండలాలు డోన్ పట్టణంనుంచి క్రీడాకారులు పెద్దఎత్తున పోటీల్లో పాల్గొనేందుకు హాజరయ్యారు. 140 జట్లు పోటీల్లో పాల్గొనేందుకు ఎంట్రీఫీ కట్టి నమోదు చేసుకున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ నిర్వాహకులు చంద్ర వెల్లడించారు.

**క్రీడాకారుల హోరుమద్య ప్రారంభమైన పోటీలు:** షటిల్ టోర్నమెంట్స్‌ను ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ప్రశాంత్, అర్జున్, మున్సిపల్ ఛైర్మన్‌ల ఆద్వర్య ంలో వైస్ ఛైర్మన్ కోట్రికె హరికిషన్‌లు రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం రాజేష్ అద్యక్షతన జరిగిన ప్రారంబోత్సవ సభలో ప్రశాంత్ మాట్లాడుతూ క్రీడలు వయస్సుతో నిమిత్తం లేకుండా శారీరకంగానేకాకుండా మానసిక ప్రశాంతతకు ఉపయోగపడతాయని అన్నారు. గతించినరోజుల్లో ప్రతి పాటశాలల్లో ఆటస్థలాలు ఉండేవని తద్వారా క్రీడల్లో విద్యార్థులు పాల్గొనేవారన్నారు. రానురాను గ్రౌండ్స్ లేకపోవడంతో క్రీడలు మరుగున పడిపోతున్నాయని కునారిల్లుతున్న క్రీడల మనుగడకు జీవం పోయాల్సిన అవసరం నేటి యువతరం మీద వుందని గుర్తుచేసారు. క్రీడలను ప్రోత్సహించకపోతే భావితరాలవారికి మనమెంతో ద్రోహం చేసినవారం అవుతామని చెప్తూ మున్ముందుకూడా క్రీడలను ప్రోత్సహించేందుకు తమవంతు సహకారం ముందుండి కొనసాగిస్తామని శుభం విల్లా హోమ్స్ అధినేతలు ప్రశాంత్, అర్జున్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు చంద్ర, అనార్, జానకిరాం, జహీర్, వెంకటరాం, కరుణాకర్, చిన్న, మున్సిపల్ సిబ్బంది, వైకాపా నాయకులు కొండపేట సతీష్, సప్తశైల సతీష్,డాక్టర్ రాజశేఖర్, రామళ్ళకోట సిద్దారెడ్డి, మండల పరిషత్ ఎఇ నారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ రైల్వే నాగేంద్ర, దారా హరినాథరెడ్డి, నంద్యాల అకాడమీ కోచ్ రాదాక్రిష్ణ, క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేదలకు జగనన్నే మా అండ

**నంద్యాల ప్రతినిధి, మే 27, ప్రభాతవార్తః** స్టేట్‌బ్యాంకు కాలనీ రామాలయం నందు పేదలందరికి నవరత్నాల్లో భాగంగా 16 వార్డు కౌన్సిలర్ వాసగిరి



విజయభాస్కర్ అధ్వర్యంలో వార్డులోని 51 మంది నిరుపేదలకు పట్టాలు పంపిణి చేయడం జరిగింది. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ జగనన్న మా అండ అనే నినాదంతో ప్రజలు ఎంతో ఉత్సాహంగా పట్టాలు తీసుకోవడం జరిగింది. ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేసినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా నంద్యాల పట్టణంలోని 3006 పేద మహిళలకు పార్టీలకతీతంగా అందరికి 1 సెంటు స్థలం ఇవ్వడం జరిగింది. ఇందుకు కృషిచేసిన నంద్యాల శాసన సభ్యులు శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డికి మా వార్డు తరుపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు ఇంచార్జీ రమేష్, సచివాలయ అడ్మిన్ రాజు, కవిత, వాలంటీర్లు జాఫర్, ప్రజలు పాల్గొన్నారు.

## ఈనాటి పిల్లలే రేపటి భావిభారత పౌరులు
## - గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 27, ప్రభాతవార్త :** ఈనాటి పిల్లలే రేపటి భావిభారత పౌరులనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో శనివారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతలూ " ఇల్లు పునాదిగట్టిగా వుంటే ఇల్లు కూడా గట్టిగా వుంటుందన్నారు. అదేవిధంగా పిల్లలు కూడా మంచి నడవడిక మంచి అలవాట్లు నేర్చుకుంటే సమాజం కూడా మంచి విలువలతో కూడిన జీవితంను అనుభవిస్తారన్నారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా చిన్నప్పటి నుంచే మంచి అలవాట్లు నేర్చుకోవాలన్నారు. ఊహలత , ఎస్ జ్యోతి కలర్ పేపర్స్‌తో డిజైన్ తయారు చేశారు. క్యారమ్స్, చెస్, రింగ్ అట, అడటం జరిగింది ఈ కార్యక్రమంలో 20మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను
## సద్వినియోగం చేసుకోవాలి : ఏపిడి



**శిరివెళ్ల, మే 27, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా పరిధిలోని జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంటు ప్రాజెక్టు డైరెక్టరు బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆనకట్ట సమీపంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి కూలీల సంఖ్యను పెంచి ఉద్యానవన పంటలపై దృష్టి సారించాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేటప్పుడు పనికితగ్గ వేతనం లభిస్తుందని కూలీలకు ఆయన వివరించారు. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయని ఉపాధిహామి కూలీలకు వడదెబ్బ సోకకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఫిల్డ్ అసిస్టెంట్‌లకు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు, సిబ్బందికి సూచించారు.

## వార్తకు స్పందన
## వీధిలైట్లకు మరమ్మతులు

**మిడుతూరు, మే27, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులోని బస్టాండు నుంచి దూదేకుల వీధికి వెళ్లే రహదారిలో ఉన్న రెండు వీధిలైట్లకు గ్రామ పంచాయతీ కార్యదర్శి మరమ్మతులు చేపట్టారు. శనివారం వార్త దినపత్రికలో రెండు వీధిలైట్లు... ఆరు రోజులు అనే వార్త ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

## 'లారీని ఢీకొని యువడికి తీవ్ర గాయాలు '



**కొలిమిగుండ్ల, మే 27, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల సమీపంలోని జమ్మలమడుగు రహదారిలో అమరావతి ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మోటార్‌సైకిల్ లారీని ఢీకొట్టడంతో కొలిమిగుండ్లకు చెందిన సాలయ్య కుమారుడు మల్లికార్జున అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. శనివారం రాత్రి కొలిమిగుండ్లకు చెందిన మల్లికార్జున తిమ్మనాయినిపేటకు వెళ్లి తిరిగి వస్తూ అమరావతి ఫిల్లింగ్ స్టేషన్‌లో పెట్రోల్ కోసం బంకులోకి వెళుతూ వెనుక నుండి లారీని ఢీకొట్టాడు. దీంతో తలకు బలమైన గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకోని చికిత్స నిమిత్తం యువకుడిని 108అంబులెన్స్‌లో తాడిపత్రికి తరలించారు.

## వాలంటరీల సేవలు అమోహము



**కోవెలకుంట్ల, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా వాలంటరీలు చేస్తున్న సేవలు ఏనలేనివని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. శనివారము స్థానిక విఅర్‌యస్‌అర్ పంక్షన్‌హాలు నందు వాలంటరీకు సేవ పురస్కారాలు ప్రదాన చేశారు ఇందులో పాల్గొన్న యంయల్ఎను వాలంటరీలు బారీ గజమాలతో సన్మానించారు. ఇదంఉలో సేవావజ్ర, సేవారత్న, సేవా మిత్ర,పురస్కారాలను యంయల్ఎ వారికి ప్రదానము చేశారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ దౌలా, తహశీలుదారు పుష్పకుమారి ఈఓపిఆర్డి రాదిక, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమావేశాలకు హాజరు
## కానప్పుడు సమావేశాలెందుకు..!




**హొళగుంద, మే 27, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమావేశాలు నిర్వహిస్తామని అయితే అధికారులు సమావేశాలకు రానప్పుడు సమావేశాలెందుకని మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులపై మండిపడ్డారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొంతమంది అధికారులు మాత్రమే హాజరు కావడంతో జడ్‌పిటిసి,ఎంపిపి, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు సమావేశ ప్రాంగణం నుంచి అసహనంతో బయటకు వెళ్లిపోయారు. అనంతరం ఎంపిడిఓ దాసునాయక్ కొంతమంది అధికారులతో మాట్లాడి తూతూమంత్రంగా సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకోసారి జరిగే సర్వసభ్య సమావేశానికి సభ ప్రారంభంలోని ఎంపిటిసి సభ్యులు మల్లయ్య,మల్లికార్జునలు సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకని ప్రధానంగా ఆదోని-హొళగుంద రోడ్డు పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని మండిపడ్డారు. గత 20రోజుల నుండి ఆదోని-హొళగుంద మార్గానికి ఆర్టీసి అధికారులు బస్సు నిలిపివేయడంతో గర్భిణిస్త్రీలు,వృద్ధులు, పిల్లలు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇవన్నీ ఆర్‌అండ్‌బి అధికారులకు పట్టవా అని ప్రశ్నించారు. గత కొన్నేళ్ల నుండి ఎప్పుడు కూడా ఆర్టీసి అధికారులు బస్సు నిలిపివేయలేదని ఈ మద్యన రహదారి అద్వాన్నస్థితికి చేరుకోవడంతో బస్సు టైర్లు,యాక్సిల్‌లు,స్టేరింగ్ రాడ్లు,ప్లేట్లు కట్ అవుతున్నాయని అందువలన బస్సును నిలిపివేస్తున్నామని ఆర్టీసి అధికారులు చెప్పడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజలు తమను ఎన్నుకున్నారని అధికార పార్టీ అయినా ప్రతిపక్ష పార్టీ అయినా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులు సమావేశాలకు రాకపోవడంతో ప్రజలు తమను ప్రశ్నిస్తున్నారన్నారు. అనంతరం ఎంపిడిఓ దాసునాయక్ జోక్యం చేసుకుని ఆర్‌అండ్‌బి అధికారులతో చర్చించి రోడ్డుకు తాత్కాలిక మరమత్తులు చేపడతామని చెప్పడంతో సమస్య సద్దుమనిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూర్జహాన్, జడ్‌పిటిసి సభ్యురాలు కురువ బుజ్జమ్మ,డిప్యూటీ తహశీల్దార్ దీప, వైద్యురాలు రాధ,ఇంజనీర్లు సోమప్ప,మనోహర్, ఆదినారాయణ, ఈఓపిఆర్‌డి చంద్రమౌళేశ్వర్‌గౌడ్,హొళగుంద పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,పంచాయతీ కార్యదర్శి రంగస్వామి,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు



**ఆళ్లగడ్డ, మే 27, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ స్థానిక శాఖ గ్రంధాలయంలో వేసవి సెలవుల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంధాలయ అధికారి అరుణ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు విద్యార్థులకు క్విజ్ పోటీలు విజ్ఞాన సాంకేతిక అంశాలకు సంబంధించి బోధన నీతి కథలు, ప్రశ్న పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రంధాలయాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## మజ్జిగ పంపిణీ



**చాగలమర్రి, మే27, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు,సిబ్బందికి రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు సాయిదర్శన్ దాతల సహకారంతో రోజు 300ల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో నాసిర్,పఠాన్,వాసు తదితరులు పాల్గొన్నారు.

## వేధించి చంపారు..
## అనుమానస్పదంగా మృతి



**హాలహర్వి, మే 27, ప్రభాతవార్త :** తన కూతురిని మానసి కంగా, శారీరకంగా వేధించి చిత్రహింసలు పెట్టి కొట్టి చంపారని ఇందిరమ్మ తల్లి గాదెమ్మ ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని బిలేహాలు గ్రామంలో వివాహిత ఇందిరమ్మ(23) అనే మహిళ అనుమానస్పదంగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఇందిరమ్మ మృతి పట్ల తల్లి గాదెమ్మ శనివారం విలేకర్లతో మాట్లాడారు. తన కూతురు ఇందిరమ్మను గత రెండేళ్ల నుంచి సూటిపోటి మాటలతో, అనుమానంతో భర్త క్రిష్ణమూర్తి, అత్త లక్ష్మి, మామ గాదిలింగప్పలు అక్రమ సంబంధం అంటకట్టి మానసికంగా, శారీరకంగా వేధించి తన కూతురును కొట్టి చంపారని ఆరోపించారు. తన కూతురు ఇందిరమ్మ చావడానికి రెండ్రోజుల ముందు తనకు ఫోన్ చేసి భర్త,అత్త,మామలు వేధిస్తున్నారని తన కష్టాలను ఫోన్‌లో మాట్లాడి చెప్పుకుందన్నారు. అయితే తమకు ఆర్థిక ఇబ్బందుల వల్ల రాలేక పోయామని వాపోయారు. తన కూతురును ఎవ్వరు లేని సమయంలో కొట్టి చంపి భర్త క్రిష్ణమూర్తి,అత్త లక్ష్మి,మామ గాదిలింగప్పలు ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆమె వాపోయింది. తన కూతురుకి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆమె తెలిపారు.

## బ్యాంకింగ్, పోటీ పరీక్షల సన్నద్దత



**కర్నూలు విద్య, మే 27, ప్రభాతవార్తః** రాయలసీమ విశ్వవిద్యాలయంలో బ్యాంకింగ్ మరియు పోటీ పరీక్షల సన్నద్దత అనే అంశంపై రెండు రోజుల అవగాహన సదస్సు శనివారం ముగిసింది. సదస్సు ముగింపు సభలో వర్శిటి ఉపకులపతి ఆచార్య ఏ ఆనందరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బ్యాంకింగ్ రంగంతో పాటు ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడనికి సంసిద్దులవ్వాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు సరైన మార్గం ఎన్నుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరైన శ్రీ గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టరు పి దస్తగిరి రెడ్డి పోటీ పరీక్షలకు సంబంధించిన అర్థమెటిక్, రీజనింగ్ అంశాలలో మెలకువలను వివరించారు. యూనివర్శిటి రిజిస్ట్రార్ ఆచార్య సుందరానంద్ మాట్లాడుతూ నూతన విద్యావిధానంలో భాగంగా విద్యార్థులు తమ పాఠ్యాంశాలతో పాటు వివిధ కోర్సులను అభ్యసించి ఉద్యోగ సమపార్జనకు సులభతరం చేసుకోవాలని, పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వర్శిటి సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య భరత్‌కుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్‌రెడ్డి ఇతర ఆచార్యులు సహాయ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం




**చాగలమర్రి, మే27, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన సభ ఏర్పాటు చేశారు.శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కోటయ్య అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పదవ తరగతి ఇంగ్లీష్ మాధ్యమంలో అత్యంత ప్రతిభకనబరిచి మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు 551 మార్కులు సాధించిన పీటర్‌కు రూ.10వేలు,514 మార్కులు సాధించిన అబ్దుల్ రహిమాన్‌కు రూ.6వేలు,513 మార్కులు సాధించిన అబ్జల్‌కు రూ.4వేలు,512 మార్కులు సాధించిన వైష్ణవికి రూ.2వేలు,502మార్కులు సాధించిన గణపతిరెడ్డికి రూ.2వేలు,తెలుగు మాధ్యమంలో అత్యధిక మార్కులు 485 సాధించిన సరితారెడ్డికి రూ.2500లు దాత కాసా మహేశ్వరరెడ్డి కుమార్తె మహతి జ్ఞాపకార్థం తరుపున చంద్రశేఖర్‌రెడ్డి,చక్రం బీడి రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త షబ్బీర్ అహమ్మద్ తరుపున నగదును మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫి జ్ఞాపికలు,మెడల్స్‌ను దాత వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్ తరుపున ఆయన కుమారుడు ఉపసర్పంచ్ సోహేల్ ప్రోత్సాహక బహుమతులను గేట్ల మాబుకు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో అనురాధ,విద్యా కమిటీ ఛైర్మన్ అబ్దుల్లా,వార్డు సభ్యులు బురానుద్దీన్,మన్సుర్,షరీఫ్,వైసీపీ నాయకులు ముల్లా ఖాదర్ బాషా,బబ్లు,కదిర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైలులో కర్ణాటక మద్యాన్ని
## తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఆదోనిలీగల్, మే27, ప్రభాతవార్త ;** పక్కా సమాచారం మేరకు శనివారం నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలులో కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న బోయ శంకర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, బ్యాగులో ఉన్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుఉన్నట్లు రైల్వే ప్రొటెక్షన్ ఎస్ఐ ఎం.రామస్వామి విలేకరులకు తెలిపారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేయించి సెబ్ పోలీసు అధికారులకు అప్పగించినట్లు చెప్పారు. మొత్తం 48 180 ఎం.ఎల్. పరిమాణం గలవి, 187 90 ఎం.ఎల్. పరిమాణం గల ఒరిజినల్ ఛాయిస్ కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్ననారు. ఎవరైనా కర్ణాటక మద్యాన్ని రైలులో తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేయించి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు.

## మహానాడులో నందికొట్కూరు తెలుగు తమ్ముళ్ళు

**నందికొట్కూరు, మే 27, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాండ్ర శివానందరెడ్డి ఆదేశాల మేరకు తెలుగు తమ్ముళ్ళు పాల్గొన్నారు. శనివారం నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి డా.కాకరవాడ చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో పాములపాడు మండల నాయకులు హరినాథ్‌రెడ్డి, శేఖర్, గోవిందు, భానముక్కల రాము, బండ్ల మూరి శ్రీనువాసులు, జూపాడుబంగ్లా మండల నాయకులు రాంమోహన్‌రెడ్డి, బాబు, నందికొట్కూరు బీసి సెలల్ అధ్యక్షులు పాణ్యం వేణుగోపాల్, ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జయసూర్య, ప్రధాన కార్యదర్శి బొల్లెద్దుల రాజన్న, వంశీ తదితరులు మహానాడులో పాల్గొన్నారు.



## వార్త 27వ వార్షికోత్సవ సంచికను
## ఆవిష్కరించిన ఎమ్మెల్యే సాయి



**ఆదోని, మే 27, ప్రభాతవార్త :** వార్త 27వ వార్షికోత్సవ సంచికను శనివారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాస్తూ సరికొత్త సంచలన కథనాలతో పాఠకులు,ప్రజల మన్ననలు పొందుతూ 27వ వసంతంలోకి అడుగుపెట్టిన వార్త పత్రికకు, పాత్రికేయులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ని పత్రికలు ఉన్నా వార్త పత్రిక ప్రజలలో చెరగని,తరగని ముద్ర వేసుకుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ భాషా,వార్త ఆదోని ఆర్‌సి ఇంచార్జ రమేష్‌రెడ్డి బల్లారపు,టౌన్ రిపోర్టర్ సుధాకర్,లీగల్ రిపోర్టర్ రఘు,రూరల్ రిపోర్టర్ భీమాలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలకు
## 32 మంది ధరఖాస్తులు

**ఉయ్యాలవాడ, మే 27, ప్రభాతవార్తః** ఉయ్యాలవాడ మండలంలోని పాఠశాల నుంచి 32 మంది అన్‌లైన్ ధరఖాస్తులు చేసుకున్నట్లు ఇంచార్జీ ఎంఇఓ అనురాధ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 8 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న వారు 14 మంది ఉండగా మూడు సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసుకున్న 11 మంది ఇతర మండలాలకు ధరఖాస్తు చేసుకున్నారని ఆమె తెలిపారు.

## నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు
## వార్తలను తెస్తున్న పత్రిక వార్త



**నంద్యాల రూరల్, మే 27, ప్రభాతవార్తః** నిజాలను నిర్భయంగా రాస్తు ప్రజల ముందుకు వార్తలు తెస్తున్న పత్రిక వార్త పత్రిక అని ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ఈసందర భంగా ఎంపిడిఓ కార్యాలయంలో వార్త 27వ వార్షికోత్సవ పుస్తక అవిష్కరణను ఎంపిడిఓ భాస్కర్ చేతుల మీదుగా అవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వార్త పత్రిక అనతికాలంలోనే పాఠకుల ప్రశంసలు పొందుతూ పార్టీలకతీతంగా నిజాలను నిర్భయంగా రాసిన ఏకైన పత్రికగా సమాజంలో పేరుపొందిందని తెలిపారు. ఇలాంటి పత్రికలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ప్రజల సమస్యలపై వార్తలు రాసి వాటిని పరిష్కరించే దిశగా నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు వార్త పత్రిక తీసుకెళ్తుందన్నారు. ఈకార్యమ్రంలో ఎంపిడిఓతో పాటు ఎఓ ప్రసాద్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంటు వీరన్న, ఏపీఓ శ్రీకళ, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం రవాణాపై ఉక్కుపాదం
## మోపుతాం ; సీఐ విక్రమసింహా

**- 726 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం**



**ఆదోనిటౌన్, మే27, ప్రభాతవార్త ;** కర్ణాటక మద్యం రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమసింహా పేర్కొన్నారు. శనివారం ఆదోని పట్టణంలోని సిరుగుప్ప చెక్‌పోస్టు వద్ద అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ విలేకరులకు తెలిపారు. పక్కా సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం 12;30 గంటల సమయంలో తమ పోలీసు సిబ్బంది సిరుగుప్ప చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా మట్కా బీటర్ అయిన గణేష్ సర్కిల్‌కు చెందిన యువరాజ్, బబ్బులమ్మగుడికి చెందిన హనుమన్న, బోయగేరికి చెందిన వీరేష్‌లను అదుపులోకి తీసుకుని, రెండు లగేజీ బ్యాగ్‌లను పరిశీలించగా, ఏడు బాక్సుల కర్ణాటక మద్యం బయటపడిందన్నారు. వారిపై కేసు నమోదు చేసి ఎర్రపర్టీని సీజ్ చేసినట్లు చెప్పరు. 726 (90ఎం.ఎల్.) ఒరిజినల్ ఛాయిస్ విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసిరిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని హెచ్చరించారు. అక్రమ సారాయి, కర్ణాటక మద్యం రవాణా, క్రికెట్ బెట్టింగ్, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని 9121101135 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ జహీర్, సిబ్బంది రంగస్వామి, హెడ్‌కానిస్టేబుల్ వీరారెడ్డి, సుధీర్, రంగస్వామ, అయ్యన్న, ముస్తాక్‌లు పాల్గొన్నారు.